క్లుప్తంగా

అమూల్‌తో పాడి రైతుకు ఆసరా



చినబొడ్డేపల్లిలో అమూల్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులు

కోటవురట్ల: పాడి రైతుల ఇంట సిరులు నిండాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమూల్ డెయిరీతో ఒప్పందం కుదిర్చుకున్నారని సర్పంచ్ పైల శివరామ్ అన్నారు. చినబొడ్డేపల్లి గ్రామంలో అమూల్ పాల సేకరణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ అమూల్ డెయిరీ అంతర్జాతీయ గుర్తింపు కలిగి ఉందన్నారు. పాడి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి, ఆర్థిక ఆసరాగా నిలుస్తోందన్నారు. డెయిరీకి అత్యధికంగా పాలను సరఫరా చేసి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. అమూల్ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

మునగపాక: మండలంలోని గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.మన్మధరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. గ్రామంలో ఇప్పటికే టోకెన్లు అందించిన రోగులంతా శిబిరానికి హాజరై, వైద్య సేవలు పొందాల్సిందిగా కోరారు.

టి.సిరసపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



తుప్పల తొలగింపు పనులపై పరిశీలిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి

మునగపాక: మండలంలోని టి.సిరసపల్లి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి అన్నారు. సోమవారం ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన తుప్పల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరసపల్లిలో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు పాలకవర్గం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీరు సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత



గణేశుని విగ్రహం వద్ద జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, సర్పంచ్ అప్పారావు

మునగపాక: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవాటు చేసుకోవడంతో, మానసిక ప్రశాంతత ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మునగపాకలోని స్నేహసాయి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని సోమవారం దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ మహేష్, పీఎంసీ చైర్మన్ ఆడారి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరత నాట్యం



ప్రదర్శన ఇచ్చిన చిన్నారిని సత్కరిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి అచ్యుతాపురంలో బ్లూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరత నాట్యం ఆకట్టుకుంది. చక్కని ప్రదర్శన ఇచ్చిన చిన్నారులను కూండ్రపు వెంకునాయుడు, దాసరి లక్ష్మణరావులు సత్కరించారు.

మహాత్ముని మార్గం శిరోధార్యం

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాల నాయకులు గాంధీజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముని ఆశయ సాధనకు కోసం, ఆయన నడయాడిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.



గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసిన దగ్గుపల్లి సాయిబాబా



యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కొండలరావు, సిబ్బంది



ఎంపీడీవో కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి: జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అందరికీ అనుసరణీయమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, కుల, మత భేదాలు లేకుండా మనుషులంతా ఒక్కటేనని, అట్టడుగు వర్గాల వారికీ ప్రభుత్వ ఫలాలు అందినపుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లన్న గాంధీ మాటల్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువైనపుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధించినట్లని భావించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు అవసరమైన అన్ని సేవల్ని వారి చెంతకే చేర్చిందన్నారు. విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన సంస్కరణలు గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించిపెట్టాయని పేర్కొన్నారు. మహాత్ముని ఆశయ సాధన కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల రత్నకుమారి, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, పరిపాలనాధికారి సీతారామరాజు, నూకినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: గ్రామ స్వరాజ్యమే మహాత్మా గాంధీ సిద్ధాంతం అని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని పంచాయితీ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ మహాత్ముని సిద్ధాంతాలకు, ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల విధానంతో ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు చేర్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు పిరాధి రాజు, తుమ్మలపల్లి సతీష్, లావేటి సన్యాసిరావు పాల్గొన్నారు.

కోటవురట్ల: జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో మహాత్ముని విగ్రహాల వద్ద వేడుకలు జరిపారు. కె.వెంకటాపురంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, ఉప సర్పంచ్ గొల్లు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్లు చిట్టిబాబు, రామసత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

- చినబొడ్డేపల్లిలో సర్పంచ్ పైల శివరామ్ ఆధ్వర్యంలో మహాత్మునికి నివాళి అర్పించారు.
- మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి.



పిల్లలకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ

పాయకరావుపేట: కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు పార్టీ తరపున క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవల్ని స్మరించుకుంటూ, ఆయన సిద్ధాంతాలను పిల్లలందరూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోలవరం అప్పలరాజు, యూత్ అధ్యక్షులు కర్రి హేమంత్, సుబ్బరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ, శాస్త్రి జయంతి

యలమంచిలి: గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి వంటి దేశ నాయకులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమ సమాజాభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఇరువురి చిత్రపటాలకు మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

- యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాడుబడిన గాంధీజీ విగ్రహాన్ని పునరుద్ధరించి విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతదేశం అభ్యున్నతికి గాంధీ, శాస్త్రి ఎంతగానో శ్రమించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అత్రెపు గుప్తా, మళ్ల కొండబాబు, బొద్దపు యర్రయ్యదొర, ఆడారి పూరీ జగన్నాథం, పుల్లారావు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యలమంచిలి: గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పచ్చదనం పరిశుభ్రత పేరిట మున్సిపాలిటీలోని అత్తిలివారి వీధిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు జేవీ రమణ ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నాయకుల జయంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన స్థానిక యువత, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

మునగపాక: మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి వేడుకల్ని స్థానిక పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఆయన ఆశయ సాధనకు నేటి తరం పాటుపడాలన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు టి.కొండలరావు, సీఈవో ఆడారి కృష్ణ, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, నాగులాపల్లి పాలసంఘం అధ్యక్షుడు దొడ్డి బుజ్జి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆడారి సంతోష్, కరణం గణేష్, లీలా భాస్కర్, గుంట్ల అప్పారావు, మొల్లేటి నారాయణరావు, కర్రి పెదబ్బాయి, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ మహేష్ పాల్గొన్నారు.

- మునగపాకలోని గోనాలమ్మ సంఘ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు పూలమాల వేసి నివాళి అర్పించారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

నక్కపల్లి: మండల కేంద్రం నక్కపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ, సర్పంచ్ నేతల రత్నకుమారి సోమవారం ఆవిష్కరించారు. గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ పాలకులనుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ విగ్రహాన్ని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు మహనీయుడి సూచనలు ఏ తరానికైనా అనుసరణీయమేనన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించి, ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, ఉప సర్పంచ్ వీసం నానాజీ, మండల పరిపాలనాధికారి సీతారామరాజు, మాజీ సర్పంచ్ తుమ్మా కల్పన, నాయకులు అల్లాడ కొండ బంగార్రాజు, ఎల్లేటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహావిష్కరణ, రక్తదానం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని పూడి ఆర్అండ్ఆర్ నగర్ యూపీ పాఠశాలలో రాజాన సంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సన్యాసినాయుడు మహాత్మా గాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. 100 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో లాలం సురేష్, నరేందర్, రంజిత్, కాసు, రాజాన కార్తీక్, దేవర శివ, లాలం నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ కోటేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

- మండల ప్రభుత్వ కార్యాలయాల వద్దనున్న గాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అచ్యుతాపురం సర్పంచ్ భర్త కె.విమలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, ఎంపీపీ భర్త కోన బుజ్జి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు నర్మాల కుమార్, దేశంశెట్టి శంకరరావు, లాలం శ్రీను, నాగేశ్వరరావు, టింకు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- మార్టూరు గ్రామంలో కేకేవీఎస్ వర్మ సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాల పైడిరాజు కుటుంబానికి రూ.20 వేలు, జాగారపు సన్యాసిరావు కుటుంబానికి రూ.5 వేలు నగదు సాయం అందించారు. కేవీ రమణ, నల్లపురాజు అచ్యుతరామరాజు, కేకే రమేష్, కేకే బాబ్జి, బాబు, హరిబాబు, శ్రీనుబాబు, నారాయణ బాబు, ఆంజనేయరాజు, గోవింద్, అప్పారావు, చిన్నారావు, పైడి శివరాం, తారకేష్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



గోనాలమ్మ సంఘ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు



నక్కపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వీసం రామకృష్ణ



పూడి ఆర్అండ్ఆర్ కాలనీ యూపీ పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



యలమంచిలి జూనియర్ కళాశాలలో..



కె.వెంకటాపురంలో మహాత్ముని విగ్రహం వద్ద..



అచ్యుతాపురం ప్రభుత్వ కార్యాలయాల వద్ద..



కొక్కిరాపల్లి ప్రాథమిక పాఠశాలలో..



ఏటికొప్పాకలో వైఎస్సార్ సీపీ నాయకులు ..



ఎస్.రాయవరంలో...



దిమిలిలో గాంధీ విగ్రహం వద్ద...



రాంబిల్లిలో గాంధీజీ చిత్ర పటం వద్ద..



మార్టూరులో ఆర్థిక సాయం అందిస్తున్న కేకేవీఎస్ వర్మ సేవా సమితి సభ్యులు



అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో..

అందరి సహకారంతో మునగపాక అభివృద్ధి

మునగపాక: మునగపాక గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. గ్రామంలో అవసరమైన చోట రహదారులు, డ్రైనేజీలు, కల్వర్టులు, శ్మశాన వాటికల అభివృద్ధి తదితర సేవలందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామంలో ఇంతవరకు జరిగిన అభివృద్ధి పనుల ప్రగతిని సభలో వివరించారు. సమావేశంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, ఎంపీడీవో మన్మధరావు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, ఉపాధిహామీ పథకం అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మునగపాక సర్పంచ్ అప్పారావు

ఏఐఎం మండల అధ్యక్షుడిగా శివగణేష్

మునగపాక: అంబేడ్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) మునగపాక మండల అధ్యక్షుడిగా బీలా శివగణేష్ ఎన్నికయ్యారు. ఏఐఎం వ్యవస్థాపకులు పీవీ సునీల్ ఆదేశాల మేరకు మండల నూతన కమిటీని సోమవారం స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా నెల్లిముఖి మహేష్, కార్యదర్శిగా కంకణాల గణేష్, కన్వీనర్‌గా నడిపూడి రవిశంకర్, కో కన్వీనర్లుగా నెల్లిముఖి నాయుడు, జంపా సీతారాములు, కొత్తపల్లి దివాకర్, తోటాడ రాజేష్, గొంది రవి కుమార్, సింగారపు శివకుమార్, కొత్తపల్లి మహేష్, పూర్ణ, ముఖ్య సలహాదారుగా గోవాడ నూకేశ్వరరావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివగణేష్ మాట్లాడుతూ మిషన్ ద్వారా దళితులకు మరింత మేలు జరిగేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి గొంది అప్పారావు, అచ్యుతాపురం మండల అధ్యక్షులు ఊశా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మునగపాక మండల అంబేడ్కర్ ఇండియా మిషన్ కార్యవర్గం

సమరసత సేవా ఫౌండేషన్ సమావేశం

రాంబిల్లి: గ్రామాల్లో ముమ్మరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు నిర్ణయించారు. ఈ మేరకు రాంబిల్లిలో సోమవారం సమరసత సభ్యులు సమావేశం అయ్యారు. కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో కె.అప్పారావు, పప్పల నూకన్నదొర, ఎస్.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సమరసత సభ్యులు

అన్ని దానాల్లో అన్నదానం మిన్న



అన్న సమారాధన ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక: అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న అని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో స్వర్గీయ బొమ్మిరెడ్డిపల్లి వెంకట సీతారామయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు స్థానిక నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం పేదలకు అన్న దానం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, సీతారామయ్య కుమారుల్ని అభినందించారు. వీఆర్వోల సంఘ రాష్ట్ర కోశాధికారి బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సుందరపు తాతాజీ, ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయివజ్రం, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, మాజీ సర్పంచ్ సుందరపు కనక అప్పారావు, పాలసంఘ అధ్యక్షుడు సుందరపు వెంకట కాసులుబాబు తదితరులు పాల్గొన్నారు.

నూకరాజు మృతి తీరని లోటు



కాకర నూకరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ఎస్.రాయవరం: మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు ఆకాల మరణం నియోజకవర్గానికి తీరని లోటని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. చినగుమ్ములూరు గ్రామంలో పెద్ద కర్మ సందర్భంగా నూకరాజు చిత్రపటం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్‌తో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు మైలారు శ్రీనివాసరావు, అద్దేపల్లి నూకునాయుడు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శీరం నరసింహమూర్తి పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు



ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో సురేష్‌రాజ్

ఎస్.రాయవరం: పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాలిశెట్టి సురేష్‌రాజ్ కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించి, చిరు సత్కారం చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సురేష్‌రాజ్‌ను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. దళితుల పట్ల జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉందని, కష్టపడిన వారికి ఫలితం తప్పకుండా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగా దళిత సామాజిక వర్గానికి జిల్లా యువజన విభాగం అధ్యక్ష పదవి కేటాయించడమే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల యువజన విభాగం అధ్యక్షుల నియామకంపై చర్చించారు.

గాంధీ విగ్రహానికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి

నక్కపల్లి: సమగ్రశిక్ష అభియాన్, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ గాంధీ జయంతి పురస్కరించుకుని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. తొలుత గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, టైమ్ స్కేల్ వర్తింపు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, కరువు భత్యం, పింఛన్ తదితర డిమాండ్లను ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వాల మనసు మార్చి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చూడాలని మహాత్ముని వేడుకున్నారు. కార్యక్రమంలో నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శ్రీపాద ఝాన్సీ, నాగేశ్వరరావు, నాగార్జున కిషోర్, కనక లక్ష్మి, నాగభూషణరావు, అప్పలనాయుడు, బందం జ్యోతి, రామారావు పాల్గొన్నారు.